03–04–20202

అమరావతి

# కోవిడ్ –19 విస్తరణ, నివారణా చర్యలపై సీఎం శ్రీ వైయస్.జగన్ సమీక్ష

- మంత్రులు ఆళ్లనాని, మోపిదేవి వెంకటరమణ, బొత్స సత్యన్నారాయణ హాజరు
- సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతం సవాంగ్, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరు
- ఢిల్లీ సదస్సులో పాల్గొన్నవారు, వారితో కాంటాక్టు అయిన వారికి పరీక్షలు
- ఢిల్లీలోని తబ్లీగీ జమాతే సదస్సులో పాల్గొన్నవారు, వారితో కాంటాక్ట్ అయిన వారికి వైద్య పరీక్షలపై సీఎంకు వివరాలు అందించిన అధికారులు
- ఢిల్లీలో జమాత్‌కు 1085 మంది హాజరయ్యారని వెల్లడి
- వీరిలో మన రాష్ట్రంలో ఉన్నవాళ్లు 946 మందిని గుర్తించామని వెల్లడి
- ఈ 946 మందిలో 881 మంది ఇప్పటికే పరీక్షలు పూర్తయ్యి ఫలితాలు వచ్చాయని, వీరిలో 108 మంది పాజిటివ్‌గా కేసులుగా నిర్ధారణ అయ్యారని వెల్లడి
- ఇంకా 65 మందికి సంబంధించి ల్యాబ్ నుంచి ఫలితాలు రావాలన్న అధికారులు
- పైన పేర్కొన్న 946 మందితో కాంటాక్ట్ అయినవారిలో 616 మంది పరీక్షలు నిర్వహించగా ఇందులో 32 మంది పాజిటివ్ కేసులుగా నిర్ధారణ అయ్యాయని వెల్లడి
- కాంటాక్ట్ అయిన మరో 335 మంది ల్యాబ్ ఫలితాలు వెల్లడి కావాల్సి ఉందన్నఅధికారులు
- రాష్ట్రంలోని మొత్తం 161 పాజిటివ్ కేసుల్లో 140 మంది ఢిల్లీ జమాతే సదస్సుకు వెళ్లినవారు, వారిలో కాంటాక్ట్ అయినవారేనని అధికారుల వెల్లడి

## ఇంటింటి సర్వేపై సీఎం ఆరా:

- రాష్ట్రంలో ఇంటింటికీ నిర్వహించిన సర్వేపై సీఎం శ్రీ వైయస్.జగన్ ఆరా
- వాలంటీర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు నిర్వహించిన సర్వేపై సీఎం ఆరా
- రాష్ట్రంలో 1.45 కోట్ల ఇళ్లకు గానూ 1.28 కోట్ల ఇళ్లలో సర్వే పూర్తయ్యిందని తెలిపిన అధికారులు
- రాష్ట్రవ్యాప్తంగా జలుబు, దగ్గు, గొంతు నొప్పి, జ్వరం లాంటి ఏదో ఒక లక్షణం ఉన్నవారు గుర్తింపు
- రెండోదశలో భాగంగా వీరిని పరిశీలిస్తారని, ఎవరికి పరీక్షలు చేయాలన్న దానిపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించిన అధికారులు
- కార్పొరేషన్లు, మున్సిపాల్టీల్లో వార్డుల వారీగా డాక్టర్లను నియమించారా లేదా? అని అధికారులను ఆరా తీసిన సీఎం
- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కార్పొరేషన్లు, మున్సిపాల్టీల వారీగా వైద్యుల మ్యాపింగ్ చేశామన్న అధికారులు
- ఢిల్లీలో సదస్సుకు హాజరైన వారు, వారితో కాంటాక్ట్ అయిన వారికి పూర్తిస్థాయిలో పరీక్షలు చేయాలని ఆదేశించిన సీఎం
- పోలీసుల డేటాను, వైద్య సిబ్బంది డేటాను, అలాగే క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వే డేటాను వీటన్నింటిని విశ్లేషించుకుని ఆ మేరకు వైద్య పరీక్షల విషయంలో ఒక వ్యూహం ప్రకారం ముందుకు వెళ్లాలన్న సీఎం

## రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ల్యాబ్‌లు, వాటిని సామర్థ్యంపై ముఖ్యమంత్రి సమీక్ష

- కరోనా వైరస్ పరీక్షల సామర్థ్యం పెంపుపై దృష్టి
- గుంటూరు, కడప ల్యాబ్‌ల్లో టెస్టింగ్ ప్రారంభమైందని వివరించిన అధికారులు
- సోమవారం నుంచి విశాఖపట్నంలో ల్యాబ్ పరీక్షలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపిన అధికారులు
- ఒకరోజులో కనీసం 700 మందికి పరీక్షలు చేయించే అవకాశం ఉందన్న అధికారులు
- అలాగే ప్రయివేటు ల్యాబ్‌ల సహకారం తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నామన్న అధికారులు
- వారంరోజుల్లో విజయవాడలో ఈ ప్రయివేటు ల్యాబ్ సిద్ధమవుతుందని, మొత్తంగా రోజుకు 900 మందికి పరీక్షలు వరకూ చేయగలిగే సామర్థ్యానికి చేరుకుంటున్నామన్న అధికారులు

## ప్రతి దుకాణం వద్ద.. మార్కింగ్స్, ధరల పట్టిక:

- అర్బన్‌లో అయినా, రూరల్‌లో అయినా ప్రతి దుకాణం వద్దా మనిషికి మనిషి మధ్య దూరం పాటించేలా మార్కింగ్స్ ఉండాలని స్పష్టంచేసిన ముఖ్యమంత్రి
- రద్దీ ఉన్నచోటు అయినా, రద్దీ లేని చోట అయినా ఈ మార్కింగ్స్ వేయించాలని అధికారులను ఆదేశించిన సీఎం
- దీనివల్ల ప్రజలకు ఒక సంకేతం ఇచ్చినట్టు అవుతుందన్న సీఎం
- కచ్చితంగా భౌతిక దూరం పాటించాలన్న సీఎం

- అలాగే ప్రతి దుకాణం వద్దా.. ప్రకటించిన రేట్లతో బోర్డులు పెట్టిస్తున్నారా? లేదా? అని ప్రశ్నించిన సీఎం
- దీన్ని అమలు చేసేలా గట్టి చర్యలు తీసుకున్నామన్న అధికారులు

**క్యాంపుల్లో పరిస్థితులపై సీఎం ఆరా...?:**

- క్యాంపుల్లో పరిస్థితులపై ఆరా తీసిన సీఎం
- క్యాంపుల్లో ఎంతమంది ఉన్నారన్నదానిపై నిన్న జిల్లాల వారీగా పూర్తిస్థాయిలో వివరాలు తెప్పించామన్న అధికారులు
- ప్రభుత్వం నడుపుతున్న శిబిరాలు, వివిధ కంపెనీలు, మిల్లుల్లో పనిచేస్తూ అక్కడ స్థానిక శిబిరాల్లో ఉన్నవారు, అలాగే వివిధ క్వారీల్లో, గనుల్లో పనిచేసుకుంటూ అక్కడే ఉన్నవారు సుమారుగా 78వేలమంది ఉన్నారని వెల్లడించిన అధికారులు
- రాష్ట్ర ప్రభుత్వమే 236 క్యాంపులు నడుపుతూ 16 వేలమందికి స్వయంగా వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తోందని వెల్లడించిన అధికారులు
- సోషల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్‌కు చెందిన అధికారిని ప్రతి క్యాంపు వద్దా పెట్టామని వెల్లడించిన అధికారులు
- ప్రతి క్యాంపులో ఇద్దరి ఫోన్ నంబర్లు తీసుకుని ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామన్న అధికారులు
- వీరు కాక మిగిలిన 62వేలమందికి వివిధ కంపెనీ యాజమాన్యాల ద్వారా, స్వచ్ఛంద సంస్థల ద్వారా, ఇతరత్రా మార్గాల్లో భోజనం అందుతోందని తెలిపిన అధికారులు
- ఈ ప్రక్రియ మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సీఎం ఆదేశం

- సరైన విధానం ద్వారా వారి బాగోగులు చూసుకోవాలన్న సీఎం
- లాక్‌డౌన్ ఏప్రిల్ 14వరకూ ఉన్నందున దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సీఎం ఆదేశం

**రాష్ట్రం వెలుపల ఉన్న తెలుగువారి పరిస్థితులపై ఆరాతీసిన సీఎం**

- ముంబై, గిర్, వారణాశి, గోవా, అజ్మీర్, తమిళనాడు ప్రాంతాల్లో చిక్కుకున్నారని తెలిపిన అధికారులు
- వీరికి అవసరమైన అన్ని ఏర్పాట్లూ చేయాలన్న సీఎం
- పెద్ద సంఖ్యలో తెలుగువారు ఉన్నచోట ఒక అధికారిని పంపి వారి
- బాగోగులపై నిరంతరం పర్యవేక్షణ చేయాలన్న సీఎం
- అలాగే క్వారంటైన్, ఐసోలేషన్లలో ఎస్ఓపీ పాటించాలన్న సీఎం
- కనీస వసతులు, సదుపాయాలు పాటించేలా ఎస్ఓపీ ఉండాలన్న సీఎం
- కోవిడ్ –19 కారణంగా ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.1000ల ఆర్థిక సహాయాన్ని వాలంటీర్ల ద్వారా డోర్ డెలివరీ సమర్థవంతంగా జరిగేలా చూడాలని సీఎం ఆదేశం
- పటిష్టంగానే లాక్‌డౌన్.. అదే సమయంలో వారికి కౌన్సెలింగ్ – పోలీసులకు సీఎం సూచన:
- లాక్‌డౌన్ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించే వారిపట్ల పోలీసులు అనుసరించాల్సిన విధానంపట్ల కూడా దృష్టిపెట్టండి
- పోలీసులపై విపరీతమైన పని ఒత్తిడి ఉందనే విషయాన్ని కూడా అంగీకరిస్తామన్న సీఎం

- అదే సమయంలో మనం ఉపయోగించే భాష, వారికి కౌన్సెలింగ్ ఇస్తున్న తీరుకూడా ముఖ్యమన్న సీఎం
- గౌరవ, మర్యాదలు చూపుతూనే లాక్‌డౌన్‌ను పటిష్టంగా అమలు చేయాలని పోలీసులకు సూచన
- బాపట్ల యువకుడు ఆత్మహత్య కేసు విషయలో విచారణ చేయించాలన్న సీఎం

## వ్యవసాయం .. మార్కెటింగ్:

- నిల్వచేయలేని పంటల విషయంలో తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్న సీఎం
- మదనపల్లె మార్కెట్లో  టమోటాలు కొనుగోలుచేసి రైతు బజార్లకు సప్లై చేస్తున్నామన్న అధికారులు
- దీనివల్ల డిమాండ్ పెరిగి టమోటా రేటు కిలో రూ.4ల నుంచి రూ.8లకు పెరిగిందన్న అధికారులు
- అలాగే అరటిపై కూడా దృష్టిపెట్టామన్న అధికారులు
- రాష్ట్రంలో చిన్న చిన్న మార్కెట్లకూ అరటిని అందుబాటులో తీసుకొస్తున్నామన్న అధికారులు
- గ్రామాలు, పట్టణాల్లో అరటిని విక్రయించడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్న అధికారులు
- ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగాలని సీఎం ఆదేశం
- కొనుగోలుకోసం గ్రామాల వారీగా ప్రణాళిక వేసుకోవాలన్న సీఎం
- రైతులు ఇబ్బందులు పడకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్న సీఎం

## ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు, తీసుకుంటున్న చర్యలపై సీఎం ఆరా

- ఏప్రిల్ 2న 803.4 మెట్రిక్ టన్నులు ఎగుమతి చేశామని, ఈరెండు మూడు రోజుల్లో మొత్తంగా 1530 మెట్రిక్ టన్నులను విశాఖపట్నం, కాకినాడ, కృష్ణపట్నం పోర్టులనుంచి ఎగుమతి చేశామని వెల్లడించిన అధికారులు
- వ్యవసాయం, మార్కెటింగ్, పౌరసరఫరాలపై ప్రత్యేక దృష్టి – సీఎం ఆదేశం:
- వ్యవసాయం, ఆక్వా రంగాల్లో క్షేత్రస్థాయి నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుని సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాలని స్పష్టంచేసిన సీఎం
- ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఇబ్బందులు వచ్చే పరిస్థితులు ఉండకూడదని స్పష్టంచేసిన సీఎం
- అగ్రికల్చర్, పౌరసరఫరాలు, మార్కెటింగ్ రంగాలపై మరింత ఫోకస్ పెట్టాలని సీఎం ఆదేశం
- మంత్రి కన్నబాబు, మంత్రి మోపిదేవి, మంత్రి కొడాలి నాని, టాస్క్‌ఫోర్స్‌లో ఉన్న సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా దృష్టిపెట్టాలన్న సీఎం ఆకలితో ఉన్నామని, భోజనం దొరకడంలేదనే మాట రాష్ట్రంలో ఎక్కడా వినిపించకూడదని అధికారులకు పదేపదే స్పష్టంచేసిన సీఎం